# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ

ప్రిన్సిపాల్ వారి కార్యాలయము,
జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీ,
విజయనగరం, తేది : 03.10.2025.

E1/122(2)/2025-ZSTC-VZM

## టెండర్ ప్రకటన

APSRTC జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీ, విజయనగరం నందు క్యాంటిన్ నడుపుటకు అనగా టిఫిన్ (ఉదయం), భోజనము (మధ్యాహ్నం, రాత్రి), టి (ఉదయం 8.00, 11.30 గంటలకు మరియు మధ్యాహనం 3.30 గంటలకు) మరియు ప్రత్యేక ప్రోగ్రామ్స్ ఉన్న రోజున ఫలహారములు (Snacks) సరఫరా చేయుట కొరకు **ఆసక్తి గల అనుభవజ్ఞులైన కేటరింగ్ కాంట్రాక్టర్ ల నుండి సీల్డ్ టెండర్స్ కోరడమైనది.**

**టెండరు దాఖలు చేయడానికి ముందుగా ఈ క్రింది నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించవలెను.**

1. టెండరు ఫారాలు తేదీ. **08.10.2025** నుండి **21.10.2025** వరకు అన్ని పని దినములలో **ఉ.10:30 గం.ల** నుండి **సా. 5:00 గం.** ల వరకు ప్రిన్సిపాల్, ప్రాంతీయ సిబ్బంది శిక్షణా కళాశాల, వి. టి. అగ్రహారం, విజయనగరం వారి కార్యాలయం నందు విక్రయించబడతాయి.

2. **రూ.1770/- (రూ 270/- GST (18%) కలుపుకొని) నగదు రూపములో చెల్లించి** టెండరు ఫారం మరియు టెండర్ షెడ్యూలు పొందవలెను.

3. **ధరఖాస్తు దారులు టెండర్ షెడ్యూల్లో గల నియమ నిబంధనలను కూలంకుషంగా చదువుకుని ధరఖాస్తులో కొట్టివేతలు/ దిద్దివేతలు లేకుండా,** అన్నీ విదాల పూర్తి చేసిన టెండరు దరఖాస్తును, నియమ నిభందనలు (ప్రతి పేజీ మీద టెండరుదారుడు తప్పనిసరిగా సంతకము చేయవలెను) టెండరు షెడ్యూల్ లో సూచించిన ధరావత్తు మొత్తము (Rs.23,100/-) ను Dy. Chief Accounts Officer, APSRTC, Vizianagaram వారి పేరున తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ ను జత చేసి, ప్రిన్సిపాల్, ప్రాంతీయ సిబ్బంది శిక్షణా కళాశాల, వి. టి. అగ్రహారం, విజయనగరం వారి కార్యాలయం వద్ద ఉంచబడిన టెండరు బాక్స్ నందు తేదీ. 22.**10.2025**న **ఉ.10:30** గం.ల నుండి **మధ్యాహ్నం 2:00** గం. ల మధ్యలో సీల్డ్ టెండర్ లు వేయవలెను.

4. సీల్డు టెండరు బాక్సును ప్రిన్సిపాల్, ప్రాంతీయ సిబ్బంది శిక్షణా కళాశాల, వి. టి. అగ్రహారం, విజయనగరం వారి కార్యాలయంలో, తేదీ 22.**10.2025**న **మధ్యాహ్నం 03:00** గం.లకు టెండరులో పాల్గొనువారి సమక్షంలో టెండరు కమిటీచే తెరవబడి, తక్కువ ధరలకు ఎవరైతే టెండర్ కోట్ చేస్తారో వారితో చర్చలు (negotiations) జరిపిన అనంతరం టెండర్ కమిటీ సిపారుసుల మేరకు టెండర్ ఖరారు చేయబడును.

5. టెండర్ ప్రక్రియలో పాల్గొని అర్హత పొందని ధరఖాస్తు దారులులకు అదే రోజు (22.10.2025) ధరావత్తు సొమ్ము (Rs.23,100/-)ను తిరిగి చెల్లించబడును.

**(Contd....2)**

6. **అసంపూర్తిగా నింపబడిన ధరఖాస్తులు, (E.M.D) @ రూ. 23,100/- విలువ గలిగిన డి.డి ని జతపరచని దరఖాస్తులు, టెండర్ ధరఖాస్తులో కోరిన సంబందిత ధృవీకరణ పత్రాలు జతచేయని ధరఖాస్తులు, గడువు దాటిన తరువాత వచ్చిన ధరఖాస్తులు, తిరస్కరించబడును.**

7. టెండరుదారుడు లేదా అధీకృత లేఖతో అతని ప్రతినిధులు టెండరు తెరిచే సమయంలో తప్పనిసరిగా హాజరుకావలెను.

8. ఫలహారశాలలో సరపరా చేయు ఆహార పదార్ధముల వివరములను/సమయములను టెండర్ దరఖాస్తు/**నియమ నిబంధనల** నందు పొందుపరచడమైనది.

9. పూర్తి వివరములు మా websit :http://www.apsrtc.gov.in ద్వారా తెలుసుకొనగలరు. ప్రాంతీయ సిబ్బంది శిక్షణా కళాశాల, వి. టి. అగ్రహారం, విజయనగరం వారి కార్యాలయ సిబ్బందిని 7382914109 మరియు 08922-294906 లలో సంప్రదించ గలరు.

10. ఏ సమయంలోనైనా, ఎట్టి కారణము చూపకుండానే టెండర్లు అంగీకరించుటకు, తిరస్కరించుటకు లేదా టెండర్ ప్రక్రియను రద్దు చేయుటకు APSRTCకి పూర్తి అధికారం కలదు.

**ప్రిన్సిపాల్,**

**జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీ,**

**APSRTC : విజయనగరం.**